స్థంభించిన చెత్త సేకరణ

సోనారిలో నిలిపిన ట్రాక్టర్ ట్రాలీ

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పలు గ్రామాల్లో చెత్త సేకరణ నామమాత్రంగా కొనసాగుతోంది. నెలలో మూడు సార్లు, కొన్ని జీపీలో వారానికి ఒక సారి చెత్తను సేకరిస్తున్నారు. చిన్న జీపీల్లో అయితే ఎప్పుడు సేకరిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ఏడాది పూర్తయినా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం, జీపీలకు నిధులు అందించకపోవడంతో జేపీఎస్‌లకు తలకుమించిన భారం అవుతోంది. అధికారులు ప్రతి రోజూ చెత్త సేకరణ జరిపేలా చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

– కుభీర్, ఫిబ్రవరి 4

ముగిసిన నాగోబా జాతర

నాగోబా దర్శనానికి క్యూలైన్లలో భక్తులు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 4: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర మంగళవారంతో అధికారికంగా ముగిసింది. నాగోబా దేవుడిని దర్శించుకునేందుకు ఆయా ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. జాతర మొదలైనప్పటి నుంచి నేటి వరకు 3 లక్షల 45వేల మందికి పైగా భక్తులు నాగోబాను దర్శించుకున్నారు. నాగోబా జాతర హుండీ లెక్కింపు గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రాజమౌళి తెలిపారు. నాగోబా జాతర అనాధికారికంగా రెండు రోజులు కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికారికంగా ముగింపు రోజుకూడ వందలాది మంది భక్తులు తరలి వచ్చి నాగోబాను దర్శించుకున్నారు.

PUBLIC NOTICE

General Public, Banks and Financial Institutions are here by informed that Sri Bansode Dasharath, S/o. Sri Satvaji, Age: 28 years, Occ: Agriculture, R/o. H.No.2-180, Sunkli Village, Mandal Bhainsa, Dist. Nirmal, applicant herein, have approached My client i.e., VERITAS FINANCE PRIVATE LIMITED, Nizamabad Branch for sanction of Housing Loan etc, offering below mentioned schedule of property as collateral security, but they are unable to produce the I link document to their property i.e., Regd.Gift Deed Doc. No. 4478/2024, Dt.05-12-2024 at SRO Bhainsa executed by Sri Bansode Dasharath, S/o. Sri Satvaji, in favour of Smt. Bansode Anitha, W/o. Sri Bansode Dasharath and has been lost by the applicant, applicant complained to Police Department, Government of Telangana through Mee Seva, Dt. 28-01-2025 vide No.15202801251135462484, at SHO Bhainsa.

Therefore, call upon General Public, Banks and Financial Institutions, etc, are having any objections / Charge on the said property, approached relevant document to the undersigned within 7 days of this publication, if any objections raised thereafter will not entertained and my Client will proceed with proposed with proposed Housing loan by creating charge over the below mentioned property. Further the applicant while obtaining loan intended to offer the certified copies of the same, along with other documents to the PROTIUM FINANCE LIMITED, Nizamabad Branch.

SCHEDULE PROPERTY

The Dismantled House bearing the H.No.(4-5), admeasuring (1200.00) Sq.fts, that is equal to (133.33) Sq.yds, that is equal to (111.48) Sq.mts, Situated at SUNKLI VILLAGE, Mandal Bhainsa, District Nirmal, within the Grampanchayat limits of Sunkli Village, Regn. Sub. Dist.Bhainsa and Regn. Dist. Adilabad.

As Bounded by: North: G.P. Road, **South:** Temple, **East:** G.P. Road, **West:** House of Poshetty

Sd/- K.NAGESH, Advocate
Gayathrinagar, Nizamabad, Cell:9490793139

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

MOHAMMED ABDUL KHALEEQ ALIAS MAJID (Old name) S/o. MOHAMMED ABDUL SATTAR R/o. H.No. 1-6-398, Shanthinagar, Adilabad is hereby change my name as **"MOHAMMED ABDUL KHALIQUE"** (New Name) as per all identification proofs, holding Passport No. J8364017, Dt. 10.10.2011 to 09.10.2021 issued at Hyderabad, Hence Declared.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఇచ్చోడ: అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకులు

తాంసిలో..

నార్నూర్‌లో..

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ఇచ్చోడ, ఫిబ్రవరి 4: బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశానుసారం అసెంబ్లీ ముట్టడికి మంగళవారం బయలుదేరిన ఇచ్చోడ మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకుడు ఒరగంటి పెంటన్న, గ్రామ అధ్యక్షుడు బియ్యాల మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ తోకల చందు, నాయకులు గోర్బండ్ ప్రకాశ్, మల్లారెడ్డి, గుగ్గిల గణేశ్, ఆశీల మల్లయ్య, గొర్ల రాజు ఉన్నారు.

తాంసి(భీంపూర్), ఫిబ్రవరి 4: అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన భీంపూర్ మాజీ సర్పంచ్‌లు మడావి లింబాజీ, బాదర్, బీఆర్ఎస్ నాయకులు కేమ రాజన్న, జాదవ్ రవీందర్, రాథోడ్ ఉత్తమ్, వినోద్‌ను మంగళవారం ఎస్ఐ కలీం ముందస్తు అరెస్ట్ చేశారు. సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

ముందస్తు అరెస్టు సరికాదు

తాంసి, ఫిబ్రవరి 4: బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశాలతో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరి కాదని పార్టీ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ అన్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అమలుకు నోచుకోని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని ఆరోపించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, మాజీ సర్పంచ్ అండె అశోక్, బీఆర్ఎస్ నాయకులు వెంకటరమణ, శ్రీనివాస్ కార్యకర్తలు ఉన్నారు.

అక్రమ అరెస్టులతో భయపడేది లేదు

నార్నూర్, ఫిబ్రవరి 4 : అక్రమ అరెస్టులతో భయపడేది లేదని సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, భీంపూర్ మాజీ సర్పంచ్ రాథోడ్ విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నిసార్లు అరెస్టులు చేసిన, కేసులు పెట్టిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం పోరాడుతునే ఉంటుందని స్పష్టం చేశారు.

తాంసి: భీంపూర్‌లో ...

క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

● నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

సోన్: పీహెచ్‌సీలో అవగాహన కల్పిస్తున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

సోన్, ఫిబ్రవరి 4 : క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని దీని ప్రధాన ఉద్దేశం క్యాన్సర్‌పై అవగాహన పెంచడమన్నారు. క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ దవాఖానల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, సరైన చికిత్స ద్వారా క్యాన్సర్‌ను నయం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వైద్యులు శ్రీనివాస్, తహసీల్దార్ మల్లేశ్, ఎంపీడీవో సురేశ్, దవాఖాన సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 4 : క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని కంటి వైద్య నిపుణుడు కృష్ణంరాజు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ బస్టాండ్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కా, గంజాయి, పొగాకు వ్యసనాలకు అలవాటుపడి యువత క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారన్నారు. దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కూనింటి చంద్రమోహన్‌రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణగౌడ్, లయన్స్ జోన్ చైర్మన్ లక్కడి రాజేశ్వర్‌రెడ్డి, నల్ల పురుషోత్తంరెడ్డి, నవీద్ నురాని, నెరేళ్ల హనుమంతు, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, కంట్రోలర్ వెంకటరమణ పాల్గొన్నారు.

తప్పుల తడకగా కుల గుణన

బోథ్, ఫిబ్రవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కుల గణన తప్పుల తడకగా ఉందని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కులగణనలో అగ్రకులాల జనాభా పది శాతం ఉంటే దానిని 16 శాతంగా చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. 50 శాతానికి పైగా (బీసీ ముస్లింలు లేకుండా) ఉన్న జనాభాని 46 శాతంగా చూపించారన్నారు. 21 శాతం ఉండాల్సి ఎస్సీ జనాభాను 17 శాతంగా, 12 శాతం ఉండాల్సిన ఎస్టీ జనాభాను 10 శాతం చూపించడం జరిగిందన్నారు. సర్వే రిపోర్ట్‌ను రద్దు చేసి నూతన సర్వేను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండలాధ్యక్షుడు కొండమడుగు గణేశ్, ఉపాధ్యక్షులు సుధాకర్, గంగయ్య, ఆడెల్లు, రమేశ్, గొర్రె ఊశన్న, మానాల రాజు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నేరడిగొండ, ఫిబ్రవరి 4 : ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలోని తహసీల్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ కలీం 51 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ఒకరికి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేశ్, ఆర్ఐలు పాల్గొన్నారు.

సొనాల తహసీల్దార్‌గా మల్లేశ్

మల్లేశ్

బోథ్, ఫిబ్రవరి 4: ఆదిలాబాద్ జిల్లా సొనాల తహసీల్దార్‌గా మల్లేశ్‌ను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బోథ్ తహసీల్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా పని చేస్తున్న మల్లేశ్‌ను సొనాల తహసీల్దార్(ఎఫ్ఏసీ)గా నియమించింది.

భూ వివాదాల పరిష్కారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 4 : ప్రతి మంగళవారం నిర్వహించే భూ వివాదాల పరిష్కారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జానకి పేర్కొన్నారు. భూమి సంబంధిత వివాదాల పరిష్కారానికి రెవెన్యూ, పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సుమలత పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 4 : నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని ప్రభుత్వ బాలుర, బాలకల ఆశ్రమ పాఠశాలలను ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా మంగళవారం తనిఖీ చేశారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, తరగతుల నిర్వహణ, బోధన తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలతో మాట్లాడుతూ పాఠశాలలో వసతులు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ పైపులైన్ లీకేజీతో దుర్వాసన వస్తుందని, కోతుల బెడద తీవ్రంగా ఉందని విద్యార్థినులు పీవో దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. యంగ్ ఓరేటర్ క్లబ్‌లో భాగంగా విద్యార్థినుల ప్రదర్శనను వీక్షించారు. ఆమె వెంట హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో రాణించాలి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కమిటీ సంఘం అధ్యక్షుడు ఉష్కం రఘుపతి

ఎదులాపురం, ఫిబ్రవరి 4: ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా కమిటీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి 34 జిల్లాల సీనియర్ పురుషుల కబడ్డీ పోటీలను జిల్లా కమిటీ సంఘం అధ్యక్షుడు ఉష్కం రఘుపతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ సహకారంతో రాష్ట్ర స్థాయి పోటీలు ఏర్పాటు చేశామని రఘుపతి తెలిపారు. ఎంపిక చేసిన జట్టు జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు, కోచ్ మేనేజర్లు, ఆయా జిల్లాల క్రీడా సంఘాల బాధ్యులు పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం 33 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల గౌరవ వందనాన్ని ముఖ్యఅతిథులు స్వీకరించారు.

జీఎస్ ఆయిల్ మిల్లులో అగ్ని ప్రమాదం

ఎదులాపురం, ఫిబ్రవరి 4: ఆదిలాబాద్ భాగ్యనగర్ కాలనీలోని జీఎస్ ఆయిల్ మిల్లులో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మిల్లులోని పాత ఆయిల్ ట్యాంకర్లు కట్ చేసేప్పుడు మంటలు అంటుకున్నాయని అగ్నిమాపక అధికారి జైత్రాం తెలిపారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

ద్విచక్రవాహనం చోరీ

ఎదులాపురం, ఫిబ్రవరి 4: ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ గ్రామానికి చెందిన కుంట అశోక్ బైక్ పట్టణంలోని రిమ్స్ ఆవరణలో నుంచి దొంగతనమైందని టూటౌన్ సీఐ కరుణాకర్‌రావ్ తెలిపారు. కుంట అశోక్ రిమ్స్ బంధువును పరామర్శించడానికి వచ్చి బైక్ ఆవరణలో పెట్టి లోనికి వెళ్లి బయటకువచ్చేప్పటికీ కనబడలేదు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న బాలల పరిరక్షణ అధికారి సగ్గం రాజు

ఖానాపూర్ టౌన్/దిలావర్‌పూర్, ఫిబ్రవరి 4: బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని బాలల పరిరక్షణ అధికారి సగ్గం రాజు అన్నారు. బేటీ బచావో బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో, దిలావర్‌పూర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోచైల్డ్ హెల్ప్‌లైన్ సంస్థ ఆధ్వర్యంలో 'బాలల హక్కులు పరిరక్షణ' బాల్య వివాహాలు, సైబర్ క్రైం, బాల్య వివాహాల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, ప్రిన్సిపాల్ అపర్ణ, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది సుప్రియ, శ్రీదేవి, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మక్క పంట ధ్వంసం

భైంసాటౌన్, ఫిబ్రవరి 4 : నిర్మల్ జిల్లా భైంసా మండలం సుంక్లి గ్రామానికి చెందిన రైతు దయానంద్ మక్క పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. దయానంద్ తనకున్న మూడెకరాల్లో మక్క పంట సాగు చేశాడు. పంట చేతికొచ్చిన దశలో దెబ్బతినడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. వ్యవసాయ అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని కోరుతున్నాడు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోథ్, ఫిబ్రవరి 4 : ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ 33కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా బోథ్ మండలంలోని పొచ్చెర, సొనాల సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎస్ఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

ఎదులాపురం, ఫిబ్రవరి 4 : ఆదిలాబాద్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం కేంద్ర కార్మిక, రైతు సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడాన్ని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవేందర్ ఖండించారు. కేంద్ర బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో స్థానిక బీజేపీ ఎంపీ విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ఈ నెల 5వ తేదీన ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని కార్మిక, కర్షక, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు వెంకటనారాయణ, జగన్ సింగ్, అగ్గిమల్ల స్వామి, చిలుక దేవీదాస్, లోకారి పోశెట్టి, ఆశన్న పాల్గొన్నారు.

దత్త మహారాజ్ సేవలు మరువలేనివి

దత్తమహారాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్, ఫిబ్రవరి 4 : రాజకీయంగా, సామాజికంగా ఆడె దత్తమహారాజ్ అందించిన సేవలు మరువలేనివని జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో దత్త మహారాజ్ 4వ వర్ధంతి నిర్వహించారు. దత్త మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ ధర్మేందర్, సహకార సంఘం చైర్మన్ సురేశ్, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, జేపీసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, వసంత్‌ఆడే, చౌహాన్ మహేందర్, హరిచంద్, లోకండే చంద్రశేఖర్, శాంతారావ్, నూర్‌సింగ్, ప్రకాశ్, విశ్వనాథ్, హైమద్ పాల్గొన్నారు

బీసీల కుల గణన తప్పుల తడక

భైంసా, ఫిబ్రవరి 4 : బీసీల కుల గణనను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుల తడకగా నిర్వహించింది, ఇటీవల చేపట్టిన కుల గణనలో తప్పుడు లెక్కలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక శాతం ఉన్న బీసీలను తక్కువ సంఖ్యలో చూపించడమే ఇందుకు నిదర్శనమన్నారు. బీసీలను మభ్యపెట్టేందుకే నిజమైన సంఖ్య కంటే తక్కువ సంఖ్య చూపిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సీట్లు ఇవ్వకూడదనే దురుద్దేశంతోనే రిజర్వేషన్లను తగ్గించేందుకు ప్రభుత్వం పూనుకుంటుందన్నారు.

బీసీల అణచివేతకు కాంగ్రెస్ కుట్ర

కుభీర్, ఫిబ్రవరి 4 : కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించిన బీసీ కుల గణన సర్వే తీరు చూస్తే కొండను తవ్వి ఎలుకను బంధించిన చందంగా ఉందని, మరోసారి రేవంత్ సర్కారు బీసీలను నమ్మించి మోసం చేసిందని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కుభీర్‌లో ఆయన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తప్పుల తడక బీసీల కుల గణన సర్వే రిపోర్టును విడుదల చేసి పెద్ద మోసానికి తెరలేపిందని దుయ్యబట్టారు. వెంటనే రీ సర్వే చేయాలని లేనిపక్షంలో బీసీలందరూ ఏకమై ప్రభుత్వంపై రాజీలేని పోరాటానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు.

పీఆర్టీయూ కార్యవర్గం

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 4: నిర్మల్ జిల్లా పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నికైంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతీ సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాస్థాయి సంఘ ప్రత్యేక సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న చక్రాల హరి ప్రసాద్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సోప్పుర్‌వార్ శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పెద్దకాపు సత్యనారాయణ, ముథోల్ మండలాధ్యక్షుడు నగేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, ఫిబ్రవరి 4: స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. బీసీ ఆర్థిక సహాయం వినియోగ ధ్రువీకరణ పత్రం ట్రైకార్ గ్రౌండింగ్, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు, పారిశుధ్యం, ఆస్తిపన్ను, తాగునీరు, నర్సరీ పురోగతి, ఈత, ఖర్జూర న్యూట్రీ గార్డెన్స్‌ను పెంచే కార్యకలాపాలతో సహా మొక్కల పెంపకం ఎస్‌బీఎం పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ లిస్ట్, పోషణ చర్చ 12 అంశాలపై ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్‌తో కలిసి జడ్పీ సీఈవో, డీపీవో, డీఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, డీబీసీడీవో, డీఎల్పీవోలు, ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఈసీ, టీఏ, ఈడీఎంతో సమావేశం నిర్వహించారు. సోలార్ వాటర్ సరఫరాపై 81 సోలార్ పంపుల్లో 41 సోలార్ పంపులు పని చేయడం లేదని డీపీవో తెలపగా మరమ్మతులు చేయించాలని సూచించారు.

అంతర్జాతీయ స్థాయి నాసా ప్రాజెక్టుకు విద్యార్థి ప్రతిభ

ఎంపికైన విద్యార్థితో నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు

భైంసా, ఫిబ్రవరి 4 : అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన నాసా పోటీల్లో నిర్మల్ జిల్లా భైంసాలోని నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న సాక్రే సోహమ్ ద్వితీయ స్థాయి బహుమతికి ఎంపికయ్యాడని పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం విద్యార్థిని అభినందించారు. ఈ నాసా ప్రాజెక్టులో 11 పైగా దేశాలు పాల్గొన్నాయన్నారు. ఇక్కడ డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం ప్రసాద్, కోఆర్డినేటర్ నరేశ్, ప్రిన్సిపాల్ ప్రభు, డీన్ గంగాధర్, ఏవో గజ్జారాం పాల్గొన్నారు.

వర్గీకరణను మాలలు అడ్డుకోవడం లేదు

ఎదులాపురం, ఫిబ్రవరి 4: ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధంగా జరగాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణను మాలలు అడ్డుకోవడం లేదన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని మాలలపై కాకుండా వర్గీకరణ చేస్తామన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాపై చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లన్న, సభ్యులు అశోక్, రాఘవేంద్ర, గంగన్న, మేదరి స్వామి, పోశెట్టి అర్జున్, భూమన్న, రాములు, పోశెట్టి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కేంద్రాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రాధిక

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 4: నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాల దవాఖాన, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్యశ్రీ కేంద్రాలను మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రాధిక తనిఖీ చేశారు. ఆరోగ్య శ్రీ ద్వారా సేవలు పొందుతున్న రోగుల వివరాలు, పలు రికార్డులు పరిశీలించారు. రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రోగులకు ఇబ్బందులు కలిగించకుండా సత్వరమే వైద్య సేవలందేలా చూడాలన్నారు. దవాఖాన సూపరింటెండెంట్ గోపాల్‌సింగ్, ఎంసీహెచ్ హెచ్‌వోడీ డాక్టర్ సరోజ, నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆరోగ్య శ్రీ సిబ్బంది ఉన్నారు.